# 17 వ అధ్యాయము

# పరిశుద్ధాత్మ వరాలు

స్త్రీ పురుషులు అకస్మాత్తుగా దివ్యశక్తులీయబడిన సంఘటనలు బైబిలులో అనేకం ఉన్నాయి. క్రొత్త నిబంధనలతో ఈ దివ్యశక్తులకే "ఆత్మవరాలు" అని పేరు. సంపాదించుకోలేనివి. దేవుడు నమ్మదగిన వానికే ఇవ్వబడతాయి. మిక్కిలి కొంచెములో నమ్మకముగా వుండువాడు ఎక్కువలోను ఉండును. మిక్కిలి కొంచెములో అన్యాయముగా ఉండువాడు ఎక్కువలోను అన్యాయముగా ఉండును. కనుక దేవుని యొదుట తమ నమ్మకాన్ని ఋజువు చేసుకున్న వారికే ఈవరాలు ఇవ్వబడతాయి. అన్ని రకాల ప్రజల్ని దేవుడు ఉపయోగిస్తాడు కావున పరిశుద్ధాత్మకు సమర్పించుకోవడం ప్రాముఖ్యం. ప్రవచించడానికి దేవుడు గాడిదను ఉపయోగించాడు. కనుక ఆయన కిష్టమైన వారిని వినియోగించుకోగలడు. మనందరం పరిపూర్ణులుగాఅగు వరకు దేవుడు ఆగితే ఎవరిని ఉపయోగించుకోలేడు.

క్రొత్తనిబంధన 1 కొరింధి 12వ అధ్యాయంలో తొమ్మిది ఆత్మవరాల పట్టిక ఉంది.

> ఏలాగనగా ఒకనికి ఆత్మ మూలముగా బుద్ధి వాక్యమును మరిమొకనికి ఆ ఆత్మ ననుసరించిన జ్ఞాన వాక్యమును మరియొకనికి ఆ ఆత్మవలననే విశ్వాసమును, ఆ ఒక్క ఆత్మవలననే స్వస్థపరచు వరములును, మరియొకనికి అద్భుతకార్యములను చేయు శక్తియు, మరియొకనికి ప్రవచన వరమును, మరియొకనికి ఆత్మల వివేచనయు, మరియొకనికి నానావిధ భాషలును, మరియొకనికి భాషల అర్థము చెప్పు శక్తియు అనుగ్రహింపబడి యున్నవి (1కొరింథీ 12:8-10).

ఆత్మ వర్ధిల్లి దేవుని చేత ఉపయోగించబడడమే ముఖ్యము గాని ప్రతి ఆత్మ వరాన్ని నిర్వచించడం ముఖ్యం కాదు. ఆత్మవరాలు ఏమిటో తెలియకుండానే పాత నిబంధనలోని ప్రవక్తలు, యాజకులు, రాజులు, క్రొత్త నిబంధనలోని ఆదిమ సంఘ సేవకులు వీరందరూ ఆత్మవరాలలో ఎన్ని రకాలు ఉంటాయి అవి ఏమిటి అన్నవి తెలియకుండానే ఆ వరాలచేత వాడబడ్డారు. "నిజం చెప్పాలంటే ఆత్మ సంబంధమైన వరములను గూర్చి మీకు తెలియకుండుట నాకిష్టములేదు" (1 కొరింథి 12:1) ని పౌలు చెబుతున్నాడు.

## తొమ్మిది వరాలను పరికరించుట

నవీన కాలంలో తొమ్మిది ఆత్మవరాలు మూడు వర్గాలుగా విభజింపబడ్డాయి. 1. వాక్కువరాలు, ఇవి వివిధరకాలు. ఇవి నానా విధ భాషలు, భాషలకర్థం చెప్పడం మరియు ప్రవచించడం 2. ప్రకటిత వరాలు, ఇవి జ్ఞాన వాక్యము, బుద్ధివాక్యము మరియు వాక్యము నర్థము చేసుకోవడం 3. శక్తివరాలు, ఇవి అద్భుత కార్యాలు చేయు శక్తి ప్రత్యేక విశ్వాసం, స్వస్థపర్చు శక్తి. ఈ తొమ్మిదింటిలో మూడు ***చెప్తాయి*** మూడు ***ప్రకటిస్తాయి*** మూడు ***చేస్తాయి.***

ఇవి పాత నిబంధనలో చెప్పబడి, క్రొత్త నిబంధనలో విశదీకరించ బడ్డాయి.

"శక్తి వరాల్ని" నిర్దిష్ట రీతిలో ఎట్లా ఉపయోగించాలోనన్న విషయాన్ని గూర్చి క్రొత్త నిబంధనలో ఎట్లాంటి సూచన లేదు. కాని "ప్రకటిత వరాల్ని" గూర్చి కొద్దిగా మాత్రమే సూచింపబడింది. అయితే "వాక్కువరాల్ని" గూర్చి పౌలు మిక్కిలిగా సూచనలిచ్చాడు. దీనికి రెండు కారణాలున్నాయి.

మొదటిగా వాక్కు వరాలు, సంఘం సమావేశాలలో మిక్కిలిగా వెల్లడి చేయబడుతున్నాయి. ప్రకటిత వరాలు తరుచుగా వాడబడుతుండగా, శక్తి వరాలు మరీ అరుదుగా వెల్లడవుతున్నాయి. కాబట్టి సంఘు సమావేశాలయందు బహుగా వెల్లడయ్యే వరాల్నిగూర్చి మనం ఎక్కువగా తెలుసుకోవాలి.

రెండవదిగా వాక్కు వరాలకు మానవ సహకారం అవసరం. కనుక కొన్నిసార్లు అవి వక్రభాష్యం చేత నాశనమౌతున్నాయి. స్వస్తతావరాన్ని పక్కదోవపట్టించటం కన్నా, ఒక ప్రవచనాన్ని తప్పుగా చెప్పటం లేదా దానికి మనసొంత మాటలు కలపటం చాలా సులభం.

## ఆత్మ చిత్తానుసారముగా

మానవ చిత్తానుసారముగా గాక ఆత్మ చిత్తానుసారముగానే ఆత్మ వరాలీయ బడుతున్నాయి అను విషయం బైబిలు లో స్పష్టంగా తెలియజేయబడింది.

> అత్మ యొకడే తన చిత్తము చొప్పున ప్రతివానికి ప్రత్యేకముగా పంచి యిచ్చుచు కార్యసిద్ధి కలుగజేయుచున్నాడు (1కొరింథీ 12:11).

> దేవుడు తన చిత్తానుసారముగా సూచక క్రియల చేతను, మహత్కార్యముల చేతను, నానావిధములైన అద్భుతములచేతను, వివిధములైన పరిశుద్ధాత్మ వరములను అనుగ్రహించుటచేతను, వారితోకూడ సాక్ష్యమిచ్చుచుండగా వినినవారిచేత మనకు దృఢ పరచబడెను (హెబ్రీ 2:4).

ఏ ఆత్మవరం పొందకనే ఒక వ్యక్తి కొన్ని వరాలతో అప్పుడప్పుడు ఉపయోగించ బడుతూవుండవచ్చు. కేవలం ఒకసారి ఒక అద్భుతం చేయడానికి అభిషేకం పొందినంత మాత్రాన నీ యిష్టానుసారంగా ఎల్లప్పుడూ అద్భుతం చేస్తావనే అభయం లేదు.

ప్రతి ఆత్మవరానికి బైబిల్లో ఒక ఉదాహరణ చూద్దాం. దేవుడు తన చిత్తాన్ని మరియు కృపను అనేక విధాలుగా వెల్లడిచేయగలడు అన్న విషయం మనకు తెలుసు కనుక, ఆయా సమయాల్లో ఈ వరాలు ఏవిధంగా పనిచేస్తాయి అని చెప్పటం చాలా కష్టం. దేవుడు తన చిత్తాన్ని బట్టి ఒక్కోసారి ఒక వరాన్ని అనేక రీతుల్లో కనబర్చవచ్చు. ఈ తొమ్మిది ఆత్మ వరాలకు బైబిల్లో ఒక ఖచ్చితమైన నిర్వచనం లేదు వాటి పేర్లు మాత్రమే తెలుసు. కనుక బైబిల్లో చెప్పబడిన ఉదాహరణలను బట్టి అవి ఏఏ వరాల క్రిందికి వస్తాయి అని తెలుసుకోవటాని ప్రయత్నించవచ్చు. వాటి మధ్య ఉన్న తేడాను బట్టికూడా వాటిని మనం నిర్వచించవచ్చు. ఎందుకంటే

పరిశుద్ధాత్ముడు ఈ అద్వితీయమైన వరాల ద్వారా తనను తాను బయలుపరచుకోవటానికి అనేక మార్గాలు ఉన్నాయి కనుక మన నిర్వచనాలే సరైనవి అని అనుకోవటం అవివేకమవుతుంది. అదియును గాక ఒక వరంలో అనేక వరాలు సమ్మేళన మౌవచ్చు. దీన్ని గురించి పౌలు ఇలా వ్రాశాడు

> కృపావరములు నానావిధములుగా ఉన్నవిగాని ఆత్మయొక్కడే. మరియు పరిచర్యలు నానావిధములుగా ఉన్నవిగాని ప్రభువు ఒక్కడే. నానావిధములైన కార్యములు గలవుగాని అందరిలో అన్నిటిని జరిగించు దేవుడు ఒక్కడే. అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడుచున్నది (1 కొరింధి 12:4).

## శక్తి వరాలు

**1. స్వస్థత వరాలు** - స్వస్థత వరాలు రోగులకు సంభందించినవి. ఇవి రోగులను శారీరకంగా స్వస్థపరచుటకు అనుగ్రహించబడిన దివ్యమైన ఈవులుగా పరిగణింపబడ్డాయి. దీన్ని ప్రశ్నించటానికి నాకు ఏకారణం కనబడుటలేదు. మనం మునుపటి అధ్యాయంలో బేతెస్థకొలను వద్ద యేసు కుంటివాణ్ణి బాగుచేసినప్పుడు ఆయన ద్వార వెల్లడిచేయబడిన స్వస్థతా వరం గూర్చిన ఉదాహరణను పరిశీలించాం (యోహాను 5:2-17).

విగ్రహాధికుడైన నయమానును స్వస్థపర్చడానికి దేవుడు ఎలీషా ప్రవక్తను ఉపయోగించాడు (2రాజులు 5:1-14). లూకా 4:27లో యేసు నయమాను యొక్క స్వస్థతను గూర్చి చెప్పిన మాటలను పరిశీలించటం ద్వార, ఎలీషా తన ఇష్టానుసారంగా అన్ని సమయాల్లో ఏ కుష్ఠురోగిని సొంతంగా స్వస్థపర్చలేకపోయాడు అన్నది గ్రహించాం. అతడు దైవము వల్ల నయమానును యొర్దానులో మునుగుమని చెప్పడానికి ఆదేశించబడ్డాడు. నయమాను ఆ ఆదేశానికి విధేయతచూపిన వెంటనే తన కుష్టునుండి స్వస్థపరచబడ్డాడు.

శృంగారమను దేవాలయపు ద్వారమువద్ద భిక్షమడుగుకొను కుంటివాడిని పేతురు స్వస్థపరిచాడు (అ.పొ.3:1-10). అంతేగాక అదేరోజు అద్వితీయమైన శక్తి ప్రజలను పేతురు బోధను వినటానికి నడిపించింది, అతని బోధకు దాదాపు 5 వేలమంది (దేవుని) సంఘంలో చేరారు. ఈ స్వస్థత వరాలు కొన్నిసార్లు రెండు వేర్వేరు ఉద్ధేశ్యాలు నెరవేర్చడానికి ఉపయోగంచ బడతాయి, ఒకటి రోగులను బాగుచేయుటకు మరియు రెండవది రక్షణలేని వారిని క్రీస్తునొద్దకు నడిపించుటకు ఉపయోగపడతాయి.

పేతురు ఆరోజు బోధిస్తూ ఇలా చెప్పాడు,

> ఇశ్రాయేలీయులారా, మీరు వీని విషయమై యెందుకు ఆశ్చర్య పడుచున్నారు? మా సొంతశక్తి చేతనైనను భక్తి చేతనైనను నడవను వీనికి బలమిచ్చినట్టుగా మీరెందుకు మా తట్టుతేరి చూచుచున్నారు? (అపొ 3:12).

తన స్వశక్తి చేత కాని లేదా తన పరిశుద్ధత చేత కాని ఇది చేయలేదని ఆ కుంటివాడిని

బాగుచేయుటకు దేవుడు తనని వాడుకున్నాడని పేతురు గ్రహించాడు. దీనికి రెండు నెలల క్రితమే యేసు యెవరో నాకు తెలియదని పేతురు బొంకాడు అయినను ఇతనిని దేవుడు అద్భుత రీతిలో ఉపయోగించుకోగా, దీనినిబట్టి ఆయన తన చిత్తాన్ని బట్టి మనలను కూడా వాడుకుంటాడన్న నమ్మకాన్ని ఇది బలపరుస్తున్నది.

పేతురు ఆ కుంటివాణ్ని స్వస్థపరిచినప్పుడు, ఈ వరాన్ని "స్వస్థత వరంగా" వర్గీకరించవచ్చని అతనికి తెలియదు. అతనికి తెలిసిందల్లా యోహాను మరియు అతను ఆ కుంటివాడి ప్రక్కనుంచి వెళుతుండగా, తను హఠాత్తుగా ఆ కుంటివాడి స్వస్థతనిమిత్తము విశ్వాసముతో అభిషేకించబడినట్లుగా కనుగొన్నాడు. కనుక వాడిని తన కుడిచేతితో ఎత్తి లేపి యేసునామములో నడవమని ఆజ్ఞాపించాడు. ఆ కుంటివాడు "దిగ్గున లేచినడచుచు గంతులు వేయుచు దేవుని స్తుతించాడు." పేతురు దీనిని ఈవిధంగా వివరించాడు

> ఆయన నామమందలి విశ్వాసము మూలంగా ఆయన నామమే మీరు చూచి యెరిగి యున్న వీనిని బలపరచెను. ఆయన వలన కలిగిన విశ్వాసమే మీ అందరి యెదుట వీనికి ఈ పూర్ణస్వస్థత కలుగజేసెను. (అపో 3:16).

వాని చేయిపట్టి యేసు నామంలో లేచినడువు మని చెప్పడానికి ప్రత్యేక విశ్వాసం అవసరం. కావున స్వస్థత వరం వినియోగించబడాలంటే దానితోపాటు విశ్వాసం కూడా కనబర్చుట చాలా ముఖ్యం.

కొంతమంది ఈ స్వస్థత వరాన్ని "స్వస్థతల వరాలు" అని పిలవాలని సూచించారు. ఎందుకంటే వివిధ స్వస్థత వరాలు వివిధ రోగాల్ని స్వస్థ పరచడానికి ఉన్నాయి కనుక. కొన్నిసార్లు స్వస్థతావరం ద్వార వాడబడుతున్న వ్యక్తులు తమ పరిచర్యలో ఇతర రోగాలకంటేకూడా కొన్ని ప్రత్యేకమైన రోగాలనే తాము స్వస్థపరచినట్లుగా గమనించారు. ఉదా॥ ఫిలిప్పు కుంటివారిని అంగహీనుల్ని స్వస్థపర్చడానికి ప్రత్యేక విజయం పొందినట్లు కనపడుతున్నాడు(అపొ.8:7). ఉదాహరణకు, గత శతాబ్దములోని దైవసేవకులు తమకు అనుగ్రహించబడిన స్వస్థతా వరాలను బట్టి, గ్రుడ్డితన్నాన్ని, చెవిటిని లేదా గుండెజబ్బును నయంచేయటంలో అనేక విజయాలను చూశారు.

**2. విశ్వాసమనెడి వరం మరియు అద్భుతాలు చేయువరం**. విశ్వాసవరం, అద్భుతాలు చేయువరాలు దరిదాపు ఒకటేననిపిస్తాయి. ఈ రెండు వరాలతో ఆ వ్యక్తి అసాధ్యమైన వాటిని చేయడినికి విశ్వాసం పొందుతాడు. ఈ రెండింటికి తేడా ఏమనగా విశ్వాస వరం ద్వారా ఆవ్యక్తి తనకు తాను అద్భుతం చేయు శక్తి పొందుతాడు. అయితే అద్భుతాలు చేయు వరం పొందిన వ్యక్తి ఇతరుల కోసం అద్భుతం ***చేయడానికి*** శక్తిపొందుతాడు.

విశ్వాస వరం కొన్నిసార్లు "ప్రత్యేక విశ్వాసంగా" పరిగణించబడింది. ఎందుకంటే అది అనుకోకుండా **సామాన్య** విశ్వాసం కన్నా మిక్కిలి గొప్ప విశ్వాసంగా ఇవ్వబడుతోంది. సామాన్యమైన విశ్వాసం దేవుని వాగ్దానం వినుట ద్వార కలుగుతుంది, కాగా ప్రత్యేకమైన విశ్వాసం

పరిశుద్ధాత్ముని యొక్క అనుగ్రహం వలన కలుగుతుంది. ఈ ప్రత్యేకమైన విశ్వాసం పొందిన వారు చెబుతుంటారు, తాము అసాధ్యమనుకున్నవి హఠాత్తుగా సాధ్యమైపోతుంటాయని. ***అనుమానానికి తావేవుండదని*** చెబుతుంటారు. అద్భుతాలు చేసే వరం విషయంలో కూడా ఇదే జరుగుతుంటుంది.

ప్రత్యేక విశ్వాసాన్ని శంకించుట కష్టం అని తేలచడాన్ని షద్రకు, మేషాకు అబేద్నెగో వార్ల కథే ఒక ఉదాహరణ. రాజుయొక్క విగ్రహానికి నమస్కరించనందులకు గాను వారు అగ్నిగుండంలోకి విసిర వేయబడినప్పుడు వారు ప్రత్యేక విశ్వాసం పొందారు. మండుచున్న మంటలోనికి ప్రాణంతో సహా పడద్రోయబడినప్పుడు ఆ పరిస్థితిని తట్టుకోటానికి సామాన్య విశ్వాసం కన్నా ప్రత్యేకమైన విశ్వాసమే అవసరం. ఈ ముగ్గురు యవ్వనస్థులు రాజు యెదుట కనపరిచిన విశ్వాస కథనం ఇప్పుడు చదువుదాం,

> షద్రకును, మేషాకును, అబేద్నెగోయు రాజుతో ఈ లాగు చెప్పిరి-నెబుకద్నెజరూ, యిందును గూరించి నీకు ప్రత్యుత్తర మియవలెనన్న చింత మాకు లేదు. మేము సేవించుచున్న దేవుడు మండుచున్న వేడిమిగల అగ్ని గుండములో నుండి మమ్మును తప్పించి రక్షించుటకు సమర్థుడు. మరియు నీ వశమున పడకుండ ఆయన మమ్మును రక్షించును, ఒకవేళ ఆయన రక్షించక పోయినను రాజా, నీ దేవతలను మేము పూజింపమనియు, నీవు నిలువబెట్టించిన బంగారు ప్రతిమకు నమస్కరింపమనియు తెలిసికొనుము (దానియేలు 3:16-18).

అగ్నిగుండంలోకి పడవేయక ముందే దేవుడు మమ్మును రక్షించును అను ప్రత్యేక విశ్వాసం వారు కనపరిచారు. దేవుడు వారిని రక్షించబోతున్నాడు అనుటలో వారికి సందేహమే లేదు.

ఆహాబు రాజు దుష్ట పాలనలో మూడున్నర సంవత్సరాలు వర్షం కురవకూడదని శపించినప్పుడు కాకుల చేత ఏలీయాకు భోజనం కూర్చబడినప్పుడు, అతడు ప్రత్యేక విశ్వాసం కనపరిచాడు (2రాజు 17:1-6చూడుము). ఉదయం, సాయంత్రం దేవుడే ఆహారం కూర్చుతాడని నమ్మటానికి సామాన్య విశ్వాసముకన్నా ప్రత్యేక విశ్వాసమే అవసరం. మనకు కాకుల చేతనే ఆహారం సమకూర్చుతాడని బైబిలులో ఎక్కడా వ్రాయబడక పోయినా, ఆయన మన అవసరాలు తీర్చునని నమ్ముటకు మన సామాన్యమైన విశ్వాసం చాలు. ఎందుకంటే అది దేవుడు చేసిన వాగ్దానం (మత్తయి 6:25-34చూడుము).

మోషే పరిచర్యలో దేవుడు అనేక అద్భుతాలు చేశారు. మోషే ఎర్ర సముద్రాన్ని రెండుగా చీల్చునప్పుడు ఈ వరమును వినియోగించాడు అని చెప్పవచ్చు (నిర్గమ 14:13-31) ఐగుప్తు మీదికి వివిధ తెగుళ్ళు వచ్చినప్పుడు కూడా అతను ఈ వరమును వినియోగించాడు.

యేసు రెండు చేపలను ఐదు రొట్టెలను 5,000మందికి పంచినప్పుడు ఈ

అద్భుతములు చేయు వరమును వినియోగించాడు (మత్త14:14-21చూడుము).

అపొ (13:4-12)లో ఎలుమ అను గారడివాడు పౌలు పరిచర్యకు అడ్డము వచ్చినప్పుడు వానిని కొంతకాలము గ్రుడ్డివానిగా చేయుటలో పౌలు అద్భుత కార్యం చేసాడు.

## ప్రకటిత వరాలు

1. **బుద్ధివాక్యము మరియు జ్ఞానవాక్యము:** భూతకాలం లేదా వర్తమానకాలం కాలాలకు సంబంధించిన సమాచారము ఉన్నపళంగా దయచేయబడుటనే **బుద్ధి వాక్యమని చెప్పబడింది**. సర్వజ్ఞానియైన దేవుడు కొన్నిసార్లు కొంత జ్ఞానాన్ని తెలియచేయుట కద్దు. దీనినే **బుద్ధి** వాక్యమన్నారు. మాట అనేది వాక్యములో ఒక భాగము. అట్లాగే బుద్ధివాక్యము దేవుని జ్ఞానములో ఒక చిన్న భాగము.

***జ్ఞాన వాక్యం*** బుద్ధివాక్యమునకు దరిదాపు సమానం. అయితే ఇది ***భవిష్యత్తుకు*** సంబంధించిన దివ్యమైన సంగతిగా చెప్పబడింది. భవిష్యత్తును గూర్చి తెలిపెడి వాటికి **జ్ఞానమనే** మాట ఉపయోగిస్తారు. కాని ఈ నిర్వచనాలు కొంతవరకు కల్పితం.

బుద్ధివాక్యాన్ని గూర్చి పాత నిబంధనలో ఓ ఉదాహరణ. ఎలీషా సిరియ దేశపు నయమానును స్వస్థపరిచాడు. కృతజ్ఞతతోనే నయమాను ఎలీషాకు బహుమతులివ్వబోయాడు. నయమాను యొక్క స్వస్థత దేవుని కృపవల్ల కాక అది విక్రయించబడింది అని ఎవరైనా తలుస్తారేమో అని ఎలీషా అతని బహుమతిని తిరస్కరించాడు. అప్పుడు ఎలీషా సేవకుడైన గేహజీ వాటిని కపటోపాయముగ అబద్ధమాడి పొందాడు. గెహజీ కపటముతో తీసుకొన్న ఆ వెండిని దాచివుంచి ఎలీషా ముందు వచ్చి నిలబడ్డాడు, ఇక అక్కడి సంభాషణ చూద్దాం,

> అతడు లోపలికి పోయి తన యజమానుని ముందరనిలువగా ఎలీషా వానిని చూచి-గెహజీ, నీ వెచ్చటనుండి వచ్చితివని అడిగినందుకు వాడు-నీ దాసుడనైన నేను ఎచ్చటికి పోలేదనెను. అంతట ఎలీషా వానితో - ఆ మనుష్యుడు తన రథము దిగి నిన్ను ఎదుర్కొనుటకు తిరిగి వచ్చినప్పుడు నా మనసు నీతో కూడ రాలేదా? ద్రవ్యమును వస్త్రములను ఒలీవచెట్ల తోటలను ద్రాక్షతోటలను గొఱ్ఱెలను ఎడ్లను దాస దాసీలను సంపాదించు కొనుటకు ఇది సమయమా? (2 రాజులు 5:25-26).

గేహజీ దుర్బుద్ధి నెరిగిన దేవుడు ఎలీషాకు దివ్యంగా తెలియజేసాడు. ఈ కథను బట్టి, ఎలీషా బుద్ధివాక్యము "కలిగివుండలేదని" స్పష్టంగా తెలుస్తోంది. అనగా అతనికి ప్రతివారి గురించి ప్రతి విషయం అన్నివేళలలో తెలియదనడానికి ఇది ఒక నిదర్శనం. దేవుడు అతనికి అద్వితీయంగా బయలుపరిచినపుడే అతను వాటిని గ్రహించాడు. ఆత్మ చిత్తానుసారంగా ఆ వరం పనిచేసింది. ఒక ఉదాహరణ తాను చేయు కార్యం ఎలీషాకి తెలుస్తుందని గేహజీ అనుకుంటే ఆ కార్యం చేసేవాడేకాదు.

యాకోబు బావిదగ్గరికి వచ్చిన సమరయ స్త్రీతో నీకు 5 గురు భర్తలున్నారని యేసు

చెప్పినప్పుడు బుద్ధివాక్యాన్ని యేసుకలిగియున్నాడు. (యోహా 4:17-18).

అననీయ సప్పీరాలు తమ భూమిని అమ్మిన డబ్బును సంఘానికి పూర్తిగా ఇవ్వకుండా అబద్ధము చెబుతున్నారన్నది అతను అద్వితీయంగా గ్రహించునప్పుడు ఈ వరమును కలిగియున్నాడు (అపొ 5:1-11).

బుద్ధివాక్యమను వరం ప్రవక్తలకు తెలియ చేయబడుటను గూర్చి పాత నిబంధనలో తరుచుగా చెప్పబడింది. భవిష్యత్ విషయాన్ని ఎప్పుడు ప్రవచించారో అప్పుడు జ్ఞానవాక్యం అనుగ్రహించబడింది. యేసుకు కూడా ఈ వరము తరచూ ఇవ్వబడుతూవచ్చింది. ఉదాహరణ యెరూషలేము యొక్క నాశనము, తన సిలువమరణం మరియు తన రెండవ రాకడ సమయములో జరుగు సంఘటనలను గూర్చి ఆయన ప్రవచించటం చూస్తాం (లూకా 17:22-36, 21:6-28 చూడండి).

శ్రమల కాలంలోని తీర్పును గూర్చి యోహానుకు వెల్లడిచేయబడినప్పుడు అతను ఈ వరం కలిగివున్నాడు అని చెప్పవచ్చు. ప్రకటన గ్రంథమంతా అతను ఈ విషయాలను వెల్లడిచేశాడు.

**2. ఆత్మల వివేచన వరం** - ఆత్మీయంగా ఏమి జరుగుతుందోనని గ్రహించడమే ఆత్మల వివేచన వరం.

ఒక విశ్వాసి తన నేత్రముల ద్వారా లేదా మనస్సు ద్వార ఒక దర్శనమును చూచుటనే ఆత్మల వివేచన వరమని అంటారు. ఈ వరం ద్వారా దేవదూతల్ని, భూతాల్ని లేదా యేసును సహితం చూడగలం. పౌలుకు అనేక సందర్భాల్లో ఇది తటస్థపడింది (అపొ 18:9-10, 22:17-21, 23:11).

దోతానులో సిరియా సైన్యము చేత తాము ముట్టడించబడ్డామని ఎలీషా, అతని శిష్యుడు తెలుసుకున్నారు. శిష్యుని కన్నులు తెరువబడగా పరలోక సైన్యాన్ని చూశాడు:

> అతడు భయపడవద్దు మన పక్షమున నున్నవారు వారికంటె అధికులైయున్నారని చెప్పి, "యెహోవా, వీడు చూచునట్లు దయచేసి వీని కండ్లను తెరువుమని" ఎలీషా ప్రార్థనచేయగా యెహోవా ఆ పనివాని కండ్లను తెరవచేసెను. గనుక వాడు ఎలీషా చుట్టును పర్వతము అగ్ని గుఱ్ఱములచేత రథములచేతను నిండియుండుట చూచెను (2 రాజు 6:16-17).

దేవదూతలు ఆత్మీయ రథాలలో వెళుతుంటారు అని నీకు తెలుసా? పరలోకం వెళ్ళిన తర్వాత చూడవలసిన వారిని భూలోకంలో ఉండగానే చూడగలిగే భాగ్యం ఎలీషా శిష్యుని కనుగ్రహించబడింది.

ఈ ఆత్మల వివేచన వరం ద్వారా దురాత్మచేత పీడింపబడు వ్యక్తిని ఒక విశ్వాసి గుర్తించగలడు అంతేకాక అది ఎటువంటి దురాత్మ అనునది వివేచింపగల శక్తిని పొందుతాడు.

ఈ వరం ద్వారా ఆత్మీయలోకాన్ని చూడటమే కాక అక్కడ ఏమి జరుగుతుందొ తెలుసుకోగలము. అనగా ఆ ఆత్మీయలోకం నుండి వచ్చే శబ్దం వినగలిగే గ్రహింపును కలిగి ఉంటాం, అనగా దేవుని స్వరం వినుటలాంటివి.

చివరిగా, కొందరు దీనిని "వివేచన వరం" అని చెబుతున్నట్లుగా ఇది అటువంటి వరం కాదు. ఆత్మల వివేచన వరం కలిగియున్నవారు ఇతరుల మనస్సులోని భావాలను అలోచనలను ఎరుగుదుమని చెప్పారుగాని అవి "ఇతరులను విమర్శించుట మరియు ఇతరులకు తీర్పునిచ్చుట అనెడి వరము" అని వాటిని అభివర్ణించవచ్చు. నిజం ఏమిటంటే, నీవు రక్షింపబడకముందు ఈ "వరమును" కలిగివుండవచ్చు, కాని ఇప్పుడు, నీవు రక్షింపబడ్డావు కనుక దేవుడు నిన్ను ఆ వరమునుండి శాశ్వితంగా విడుదల చేయాలనుకుంటున్నాడు.

## మాట్లాడే వరాలు

1. **ప్రవచన వరం:** బోధకునికి తెలిసిన భాషలోనే దివ్యశక్తిచేత మాట్లాడు సామర్థ్యమును యివ్వబడడమే ప్రవచన వరం అని నిర్వచించవచ్చు. "యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు", అను మాటలతో ప్రారంభమవుతుందీ వరం.

ప్రవచన వరమంటె బోధించడం కాదు లేదా ప్రసంగించటం కాదు. ప్రేరేపించబడిన ప్రసంగం లేదా బోధన లో ప్రవచనం అనెడి ఒక అంశం ఉండవచ్చు, ఎందుకంటే అవి పరిశుద్ధాత్మచే అభిషేకించబడ్డాయి కనుక. కాని వాటిని ప్రవచనం అని ఖచ్చితంగా చెప్పలేము. చాలాసార్లు అభిషేకం పొందిన బోధకులు అకస్మాత్తుగా అనుకోనివి చెబుతుంటారు, కాని అది ప్రవచనాత్మకమైన బోధ అని నేను భావిస్తున్నప్పటికీ అది నిజమైన ప్రవచనం కాదు

క్షేమాభివృద్ధి, హెచ్చరిక, ఆదరణ కలుగునట్లు ప్రవచనవరం ఉపయోగపడుతుంది.

> క్షేమాభివృద్ధియు హెచ్చరికయు ఆదరణయు కలుగునట్లు,
> ప్రవచించువాడు మనుష్యులతో మాటలాడుచున్నాడు (1కొరింథీ 14:3).

కనుక ప్రవచనవరం దానంతట దానిలో ప్రకటన కలిగియుండలేదు. అనగా బుద్ధి జ్ఞాన వాక్యాల వలె ఇది భూతవర్తమాన, భవిష్యత్కాల గురించి ఏమి ప్రకటించదు. నేను ముందుగా తెలియజేసినట్లుగా, పరిశుద్ధాత్ముని వరాలు ఒకదానితో ఒకటి కలసి పనిచేస్తాయి, కనుక బుద్ధివాక్యము మరియు జ్ఞానవాక్యము ప్రవచనము ద్వారా తెలియజేయబడతాయి.

ఒక సమావేశములో ఎవరైనా భవిష్యత్తులో జరగబోయే సంఘటనలను ఒకప్రవచనంగా చెప్పటం మనం విన్నప్పుడు, అందులో ప్రవచనమును వినం గాని, బుద్ధి, జ్ఞాన వాక్యాలతో కూడిన సమాచారాన్ని వింటున్నాం. ప్రవచన వరం ఎలా అనిపిస్తుందంటే, బైబిలుల్లో వ్రాసింది ఎవరో చదివి మనకు ఉద్భోదిస్తున్నట్లుగా వుంటుంది, అనగా, "దేవునియందును మరియు ఆయన అద్వితీయ శక్తియందును బలంగావుండుము"మరియు "నేను నిన్ను విడువను ఎడబాయను" ఇలా వుంటుందన్నమాట. ఎవరో మనల్ని హెచ్చరిస్తున్నట్లు బలపరుస్తున్నట్లు గా వుంటుంది.

క్రొత్తనిబంధన ప్రవచనములో, "విరుద్ధమైనది" ఏదియు వుండదని కొందరు అనుకుంటుంటారు అలా కానిచో "క్షేమాభివృద్ధి హెచ్చరిక ఆదరణ" అనే పదములకు ఇది సరిపోయేదికాదని వారు అనుకుంటుంటారు. కాని అది నిజం కాదు. దేవుడు తన ప్రజలతో ఏమిచెబుతున్నాడొ దానిని నియంత్రిస్తూ, వారు గద్దించబడవలసినప్పటికి, వారికి "అనుకూలంగా" చెప్పేలా దేవుణ్ని అనుమతిస్తుంటారు, అవిధంగా దేవునికంటే తమ్మును హెచ్చించుకుంటారు. గద్దించటం అనునది **క్షేమాభివృద్ధి** మరియు **హెచ్చరిక** క్రిందికి వస్తుంది. ఆసియాలోని ఏడు సంఘాలకు ఇవ్వబడిన హెచ్చరికలను నేను ప్రకటన గ్రంథములో చదివాను. వాటిలో వున్న గద్దింపును నేను గమనించాను. వాటిని విననవసరము లేదా? నేను అలా అనుకోవటం లేదు.

**2. నానావిధ భాషలు మరియు భాషలకర్థం చెప్పు వరం**: విశ్వాసి ఇదివరకు ఎన్నడూ ఎరుగని భాషలో హఠాత్తుగా మాట్లాడగలిగేలా అతనికి ఇవ్వబడిన అద్వితీయ వరమే నానావిధ భాషలు మాట్లాడే వరము. ఆ **భాషలకు అర్థం చెప్పే వరము** సాధారణంగా ఈ వరముతో పాటు అనుగ్రహించబడుతుంది, అనగా అర్థంకాని భాషలోచెప్పబడిన దానికి దాని అర్థం చెప్పే దివ్యశక్తి వరము ఉన్నపాటున అనుగ్రహించబడుతుంది.

ఈ వరము యొక్క ప్రత్యేకత ***భావలకర్థం*** చెప్పుట అంతేకాని భాషలను ***అనువదించునది*** కాదు. కనుక భాషలద్వార చెప్పబడిన సందేశములోని ప్రతి మాట అనువదించబడాలి అని మనం ఆశించకూడదు. ఆ కారణంచేత " భాషలలోని చిన్న సందేశమునకు" ఎక్కువ అర్థం ఉంటుందని ఆశించకూడదు. భాషలకర్థం చెప్పువరం కూడ ప్రవచన వరం లాంటిదే ఎందుకంటే దానంతట కదే ప్రవచనం కలిగియుండదు గాని ఆదరణ, హెచ్చరిక మరియు క్షేమాభివృద్ధిని కలిగి యుంటుంది. 1 కొరింధి 14:5 ప్రకారం, భాషలకర్థం చెప్పుట+భాషలు = ప్రవచనం అని చెప్పవచ్చు.

సంఘము క్షేమాభివృద్ధి పొందునిమిత్తము భాషలతో మాటలాడువాడు
అర్థము చెప్పితేనేగాని వానికంటె ప్రవచించువాడే శ్రేష్ఠుడు

నేను ముందు చెప్పినట్లుగా శక్తి వరాలను ఏవిధంగా ఉపయోగించాలో అన్నది బైబిలులో ఎలాంటి సూచనలీయబడలేదు. ప్రవచన వరాల్ని ఎట్లా ఉపయోగించాలో అన్న దాని గురించి కొంచెం సమాచారముందిగాని వాక్కు వరాలనెలా ఉపయోగించాలి అన్న దాని గురించి సమగ్ర సమాచార మీయబడింది. ఎందుకంటే వాక్కు వరాల గురించి కొరింథీ సంఘంలో సందిగ్ధత ఏర్పడింది. అందుకనే పౌలు కొరింథీయులకు వ్రాసిన మొదటి ప్రతికలో 14 అధ్యాయమంతా ఈ అంశం మీదే వ్రాసాడు.

భాషలను సరైన విధానంలో ఉపయోగించుట ఎట్లు అన్నది మొదటి సమస్య ఎందుకంటే పరిశుద్ధాత్మ అభిషేకం గురించి మనం ఇదివరకే అభ్యసించాం కనుక పరిశుద్ధాత్మలో అభిషేకం పొందిన ప్రతివ్యక్తి తను కావలనుకున్నప్పుడంతా భాషల్లో ప్రార్థించే శక్తి కలిగివుంటాడు. కొరింథీయులు చర్చి ఆరాధనసమయములో భాషల్లో మాట్లాడటం చేశారు కాని అది ఒక క్రమమైన

విధానములో జరుగలేదు.

## అన్యభాషల యొక్క వేరు వేరు ఉపయోగాలు

ప్రజలు ఉపయోగించే తెలియని భాషలకు మరియు వ్యక్తిగ వాడుక భాషకు మధ్య ఉన్న తేడాను గమనించటం అత్యంత ప్రాముఖ్యం. పరిశుద్ధాత్మాభిషేకం పొందిన ప్రతివ్యక్తి తెలియని భాష ఏ సమయంలో మాట్లాడ గలిగినా, ప్రజా వినియోగార్థం వివిధ రకాల భాషల్ని ఆ వ్యక్తి ద్వారా దేవుడు వాడతాడని కాదు. ఒక విశ్వాసి యొక్క వ్యక్తి గత ఆత్మీయ జీవితానికి ఉపయోగ పడునట్లుగా అన్య భాష నుపయోగిస్తాడు. ఎవ్వరికి అర్థంగాని భాషలో కొరింథీయులు మాట్లాడారుగాని దానివల్ల ఎవరు ఆదరణ హెచ్చరిక, క్షేమాభివృద్ధి పొందలేదు (1 కొరింథి 14:16-12, 16:9 23, 26-28).

బహిరంగముగా భాషల్లో మాట్లాడానికి మరియు వ్యక్తిగతంగా భాషల్లో మాట్లాడటానికి గల తేడాను గుర్తించాలంటే, వ్యక్తిగతంగా మాట్లాడుటను భాషల్లో ***ప్రార్థించుట*** అనియు బహిరంగ మాట్లాడుటను అన్యభాషల్లో ***మాట్లాడుట*** అనియు వర్గీకరించుట ద్వారా ఆ తేడాను గుర్తించవచ్చు. పౌలు కొరింథీయులకు తాను వ్రాసిన పత్రికలో 14వ అధ్యాయములో ఈ రెండు వినియోగాలను గురించి ప్రస్తుతించాడు. ఆ తేడాలు ఏమిటి?

భాషల్లో మనం ప్రార్థించినప్పుడు మన ఆత్మ దేవునికి ప్రార్థనచేయును (1 కొరింథి 14:12,14) ఎవరైన నానాభాషలు మాట్లాడు వరం పొందితే అది సంఘమంతటికి దేవుడిచ్చిన వర్తమానం (1కొరింథి14:15), దాని అర్థం చెప్పినప్పుడు అది అందరికి అర్థమౌతుంది.

లేఖనాలు తెలిపినట్లు మన ఇష్టమొచ్చినప్పుడు భాషలో ప్రార్థించవచ్చు (1కొరింథీ 14:15) అయితే నానా భాషలు మాట్లాడు వరం పరిశుద్ధాత్ముని ఇష్టప్రకారం వాడబడుతుంది. (1 కొరింథి 12:11)

భాషలో మాట్లాడు వరం, భాషల అర్థం చెప్పు వరంతో ముడిపడి వుంది. వ్యక్తిగతంగా భాషల్లో ప్రార్థించునప్పుడు, వాటి అర్థం తెలపబడనఖరలేదు. నేను భాషతో ప్రార్థన చేసిన యెడల నా ఆత్మ ప్రార్థన చేయును గాని నామనస్సు ఫలవంతముగా ఉండదు. (1 కొరింథి 14:14) అని పౌలు చెబుతున్నాడు.

ఒక వ్యక్తి భాషల్లో ప్రార్థించినప్పుడు ***అతడు*** మాత్రమే క్షేమాభివృద్ధి పొందుతాడు (1 కొరింథి 14:14) అయితే భాషలకు అర్థం చెప్పువరం ***స ంఘమంతటికి*** క్షేమాభివృద్ధిని కలుగజేస్తున్నది (1 కొరింథి14:4-5).

ప్రతి విశ్వాసి దేవునితో తన అనుదిన సహవాసమందు భాషల్లో ప్రార్థించటానికి అలవరచుకోవాలి. భాషల్లో ప్రార్థించటంలో ఉన్న ఒక అద్భుతమైన విషయం ఏమిటంటే దానికి నీ మనస్సుతో పనిలేదు. అనగా నీ మనస్సులో ఓవైపు ఎన్నో ఆలోచనలు నిండుకొని ఉన్నప్పటికీ నీవు భాషల్లో ప్రార్థిస్తూ ఉండవచ్చు. పౌలు కొరింథీయులతో, "నేను ***మీ అందరికంటే*** ఎక్కువగా భాషలతో మాట్లాడుచున్నాను, అందుకు దేవుని స్తుతించెదను" అని అంటున్నాడు (1 కొరింథి 14:18). ఆయన కొరింథీ సంఘమంతటిని అధిగమించుటకు ఎక్కువ సమయం భాషల్లో

మాట్లాడుతూ వుండవచ్చు!

మనం భాషల్లో ప్రార్థించినప్పుడు "దేవునికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని" పౌలు చెప్పాడు (1 కొరింథి 14:16-17). నేను "భాషల్లో ప్రార్థిస్తున్నప్పుడు", నేను మాట్లాడుతున్న భాషను ఎరిగి ఉన్నవారు అక్కడ ఉన్నారు, మూడు సార్లు వారు నా ప్రార్థనను అర్థంచేసుకోవటం జరిగింది. ఆ మూడు సార్లూ నేను జపాను భాషలో మాట్లాడాను. ఒకసారి నేను దేవునితో జపాను భాషలో, "నీవు చాలా మంచిదేవుడవు" అని అన్నాను. మరోసారి, "మీకు కృతజ్ఞతలు" అని అన్నాను, మరో సందర్భంలో, "నేను ఎదురుచూస్తున్నాను, త్వరగా రా" అని చెప్పటం జరిగింది. ఇది ఆశ్చర్యంగా లేదూ? నేను ఎన్నడూ జపాను భాషను నేర్చుకోలేదు, కాని కనీసం మూడుసార్లయినా జపాను భాషలో, "దేవునికి కృతజ్ఞతలు" తెలుపుకొని ఉంటాను.

## భాషల్లో మాట్లాడుటకు పౌలు ఇస్తున్న సూచనలు

భాషల్లో మాట్లాడుటను గూర్చి కొరింథీ సంఘానికి ఒక నిర్దిష్ట ఆదేశాలిచ్చాడు. ఒక సమావేశంలో భాషల్లో మాట్లాడువారు ఇద్దరు లేదా ముగ్గురు కన్నా మించరాదు అన్న అదేశం ఇచ్చాడు. వారు ఒకేసారి మాట్లాడకూడదు గాని ఒకరి తర్వాత ఒకరు మాట్లాడాలి (1కొరింథీ 14:27).

కేవలం ముగ్గురు మాత్రమే, "భాషల్లో సందేశం" ఇవ్వవలెనన్నది పౌలు ఉద్దేశ్యం కాదు, కాని ముగ్గురుకంటే ఎక్కువ మంది సంఘారాధన సమయంలో భాషల్లో మాట్లాడకూడదు అని అంటున్నాడు. ఒకవేళ ముగ్గురు కంటే ఎక్కువ మంది తరచుగా భాషల్లో మాట్లాడ గలుగుతున్నట్లయితే, వారిలో ఎవరైన ఒకరు పరిశుద్ధాత్మ ప్రేరణతో "ఒక సందేశాన్ని భాషల" ద్వారా చెప్పవచ్చు, ఆవిధంగా ఆత్మ సంఘంలో ప్రత్యక్షపరచబడుతుంది కదా అని కొందరు భావిస్తుంటారు. అలాకాని పక్షంలో సంఘంలో ముగ్గురు కంటే ఎక్కువ మంది, భాషల్లో మాట్లాడకూడదు అని పౌలు ఒక హద్దునుఏర్పరచటం ద్వార పరిశుద్ధాత్మకార్యములను పౌలు మితంగా చేస్తున్నాడు అని చెప్పవచ్చు. ఒకవేళ పరిశుద్ధాత్ముడు నానాభాషలను మూడుకంటే ఎక్కువ ఇవ్వకపోయినట్లయితే పౌలు అటువంటి ఆదేశాలను ఇచ్చివుండేవాడు కాదు.

భాషల కర్థం చెప్పుటలో కూడ అంతే. బహుశా సంఘంలో ఒకరికంటే ఎక్కువమంది పరిశుద్ధాత్ముని ప్రేరణవల్ల "భాషల్లో చెప్పబడిన సందేశానికి" అర్థం చెప్పగలరు అని భావించబడుతున్నది. అటువంటి వారు భాషలకు "అర్థం చెప్పువారని" పిలవబడుతున్నారు (1 కొరింథీ 14:28) వీరు తరచూ ఈ వరంతో వాడబడుతుంటారు. అదేనిజమైతే, బహుశా అందుకనేమో పౌలు "ఒక్కరే అర్థం చెప్పాలి" అని సూచించాడు (1కొరింథీ 14:27). ఒక్కరే **అన్ని** భాషలకు అర్థం చెప్పాలి అని పౌలు చెప్పటంలేదు, కాని ఒకే సందేశం గురించి "అర్థం చెప్పువారిమధ్య ఉన్న పోటీతత్వాన్ని" గూర్చి హెచ్చరిస్తున్నాడు. ఒక వ్యక్తి భాషల్లో చెప్పబడిన సందేశానికి అర్థంచెప్పుతుంటే, మరొక వ్యక్తి అతనికంటే తాను ఇంకా బాగా దాని అర్థం చెప్పగలిగిప్పటికీ, అదే సందేశానికి అర్థం చెప్పటానికి ప్రయత్నించకూడదు. ఒకరు అర్థం చెబుతుంటే మిగతా ఇద్దరు మౌనంగా ఉండాలి అంటే ఒక్కరే అన్ని వర్తమానాల్ని తర్జుమా

చేయాలని కాదుగాని ఒకే వాక్యానికి ముగ్గురు అర్థం చెబితే వారిలో పోటాతత్వం ఏర్పడి అసూయ స్వార్థాలు చోటు చేసుకోగలవు. గనుక ఏ వాక్యానికి ఎవరు అర్థం చెప్పాలో వారిలో వారే తెలుసుకొని ఒకరి తర్వాత ఒకరు అర్థం చెప్పాలి.

సంఘం కూడుకున్నప్పుడు "సమస్తమును మర్యాదగాను, క్రమముగాను" జరగ నియ్యవలెను, అంతేగాని అందరూకలసి ఒకేసారి, పోటిపడుతూ ఉచ్చరిస్తూ అయోమయపర్చు పరిస్థితిని తీసుకురాకూడదు. అంతేగాక విశ్వాసులు తమ సమావేశమునకు వచ్చిన అవిశ్వాసులు అపార్థంచేసుకొనకుండా జాగ్రత్తగా వ్యవహరించవలెను. అందుకే పౌలు అంటున్నాడు,

> సంఘమంతయు ఏకముగా కూడి అందరూ భాషలో మాట్లాడుచుండగా, ఉపదేశము పొందనివారైననూ,అవిశ్వాసులైననూ లోపలికి వచ్చినయెడల, మీరు వెఱ్ఱిమాటలాడుచున్నారని అనుకొందురు కదా? అని అంటున్నాడు (1 కొరింథీ 14:23)

కొరింథీ సంఘంలోని సమస్య అదే. అందరూ భాషల్లో మాట్లాడుతున్నారు గాని వాటికర్థం చెప్పేవారు లేకపోయారు.

## ప్రకటన వరాల గురించి కొన్ని సూచనలు

> ప్రవక్తల ద్వారా ప్రకటితమైన వరాలను గురించి పౌలు కొన్ని సూచనలిస్తున్నాడు. ప్రవక్తలు ఇద్దరు ముగ్గురు మాట్లాడవచ్చును. తక్కిన వారు వివేచింప వలెను. అయితే కూర్చున్న మరియొకనికి ఏదైనను బయలు పరచబడిన యెడల మొదటివాడు మౌనముగా ఉండవలెను. అందరు నేర్చుకొనునట్లును అందరు హెచ్చరిక పొందునట్లు మీరందరు ఒకని తరువాత ఒకరు ప్రవచింపవచ్చును మరియు ప్రవక్తలు ఆత్మలు ప్రవక్తల స్వాధీనములో ఉన్నవి. అట్లాగే పరిశుద్ధుల సంఘము లన్నిటిలో దేవుడు సమాధానమునకు కర్తగాని అల్లరికి కర్తకాడు (1కొరింథీ 14:29-33).

నానాభాషల కర్థం చెప్పువారు ఉన్నట్లే ప్రవచనాలు చెప్పే ప్రవక్తలూ కొరింథీ సంఘంలో ఉన్నారు. వీరు పాతనిబంధనలోని ప్రవక్తలూ లేదా క్రొత్త నిబంధనలో చెప్పబడిన అగబస్ లాంటి ప్రవక్తలు కారు (అపో 11:28; 21:10 చూడుము). గాని వారి పరిచర్య వారుండే ప్రాంతీయ సంఘానికే పరిమితమయింది.

సంఘాల్లో అటువంటి ప్రవక్తలు ముగ్గురుకంటే ఎక్కువ ఉన్నప్పటకి పౌలు కొన్ని పరిమితులు నియమిస్తున్నాడు, మరిముఖ్యంగా ప్రవచనాత్మక పరిచర్యను "ఇద్దరు లేక ముగ్గురు ప్రవక్తల"కే పరిమితం చేస్తున్నాడు. తిరిగి ఇక్కడ, సంఘంలో పరిశుద్ధాత్ముడు ఆత్మీయ వరాలు ఇస్తున్నప్పుడు, ఒకరికంటే ఎక్కువమందే ఆ వరాలను పొందుకోగలరు అని చెప్పబడుతోంది. అలాకానిచో, ప్రవచించే ప్రవక్తల విషయంలో పౌలు పరిమితులు విధించటం ద్వారా ఆత్మీయ వరాల్ని ఎవ్వరూ ఆనందించలేని పరిస్థితిని కలిగిస్తున్నది.

ఒక సంఘంలో ముగ్గురు కన్నా ఎక్కువ ప్రవక్తలుంటే మిగతా ప్రవక్తలు మాట్లాడకూడదన్న ఆంక్షలు విధించబడినప్పటికీ ఈ ముగ్గురు చెప్పిన దాన్ని వారు వాక్యానుసారంగా విశ్లేషించ వచ్చు. వారు ఆత్మ చెప్పిన దానిని వివేచించగల సామర్థ్యం కలిగియున్నారని కూడా ఇది సూచిస్తున్నది మరియు ఇతర ప్రవక్తల ద్వారా ప్రత్యక్షపరచబడిన వరాల విషయములో వీరుకూడా వాడబడేలా ఆత్మద్వారా ప్రేరేపించబడ్డారు అని ఇది సూచిస్తున్నది. లేనిచో వారు, దేవుడు లేఖనముల ద్వార బయలుపరచిన దానిని అంగీకరిస్తున్నామని తెలుపుతూ, ఆత్మీయంగా బాగా పరిణితి చెందిన విశ్వాసి చేసినట్లుగా,కేవలం ప్రవచనాలను మరియు బయలుపరచబడిన వాటిని మామూలుగా విశ్లేషించగలుగుతూ వుండేవారు.

ఒకరి తర్వాత ఒకరు ప్రవచింప వచ్చునని పౌలు చెప్పాడు (1 కొరింథీ 14:31 చూడుము) "ప్రవక్తల ఆత్మలు ప్రవక్తల వశములో ఉన్నాయి" (1 కొరింథీ 14:32), ఒకరి తర్వాత ఒకడు ప్రవచింప వచ్చును. అనగా పరిశుద్ధాత్ముడు అనేకమందికి ఒకే సమయంలో ఈ వరాన్ని దయచేయగలడు. అయితే తమ ప్రవచనాల్ని సంఘముతో చెప్పేటప్పుడు తన్ను తాను స్వాధీన పరచుకొని ఒకరి తరువాత ఒకరు తమ ప్రకటనలు వెల్లడించాలి అని పౌలు సూచిస్తున్నాడు.

ఏ విశ్వాసి ద్వారానైనా ప్రకటితమగు వాక్కు వరాల విషయంలో కూడ ఇదే నియమావళి పాటించాలి. ఒక వ్యక్తి దేవుని నుండి భాషలద్వార సందేశాన్ని, ప్రవచన వరాన్ని పొందితే ప్రార్థన సమావేశంలో దానిని చెప్పుటకు సరైన సమయం కోసం వేచియుండాలి అంతేకాని ఒకరు చెబుతుండగా మీరు వెళ్ళి అంతరాయం కలిగించడం భావ్యం కాదు.

ఒకరి తర్వాత ఒకరు ప్రవచింపవచ్చును (1 కొరింథీ 14:31) అని పౌలు చెప్పినప్పుడు, ప్రవచనాన్ని పొందుకున్న ప్రవక్తల విషయంలో పౌలు చెబుతున్నాడు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. కొందరు దురదృష్టవశాత్తు, పౌలు ఏ సందర్భంలో చెప్పాడు అన్నది వివేచించక ***ప్రతి*** విశ్వాసి, ***ప్రతి*** సమావేశములో ప్రవచించవచ్చు అని చెబుతుంటారు. ఆత్మ తన చిత్తాను సారం ప్రవచనా వరాన్ని అనుగ్రహిస్తాడు.

ఈనాడు కూడా ఎప్పటిలాగే సంఘానికి పరిశుద్ధాత్ముని సాయం, శక్తి ఆయన సన్నిధి, మరియు వరాలు అవసరం. 1 కొరింథీ 14:1 లో "ఆత్మ సంబంధమైన వరములు ఆసక్తితో ఆపేక్షించుడి, విశేషముగా మీరు ప్రవచన వరమును ఆపేక్షించుడి", అని పౌలు సూచిస్తున్నాడు. అంటే మన ఆపేక్ష పరిశుద్ధత వరాల ప్రత్యక్షతకు సంబంధముంది అన్నది ఇది సూచిస్తున్నది. లేకపోతే పౌలు ఆ సూచన నిచ్చివుండేవాడు కాదు. అనేకులను శిష్యులనుగా చేయటాన్ని ఆపేక్ష కలిగిన సేవకుడు ఆత్మ వరాలను ఆపేక్షించును తన శిష్యులకు కూడ దాని నిమిత్తమై ఆదేశించును.

